5671 Appendix A

# Swatantra Party

## STATEMENT OF PRINCIPLES

Adopted at the Preparatory Convention held at Bombay on August 1 and 2, 1959.

1 The Swatantra Party is pledged to Social Justice and equality of opportunity for all people without distinction of religion, caste, occupation, or political affiliation.

2. The Party holds that the progress, welfare, and happiness of the people depend on individual initiative, enterprise and energy. The party stands for the principle of maximum freedom for the individual and minimum interference by the State, consistent with the obligation to prevent and punish anti-social activities, to protect the weaker elements of society, and to create the conditions in which individual initiative will thrive and be fruitful. The party is, therefore, opposed to increasing State interference of the kind now being pursued.

3. The Party holds that the State should foster and utilise the sense of moral obligation, the pride, satisfaction, and fulfilment felt by individual in serving others, which are inherent in our tradition, instead of adopting legislative or other forms of compulsion which commence with want of faith in the people and are consummated in the serfdom of the governed under the official machine, in an omnipotent State controlled by a political party voted to power. The Party, therefore, adheres to

the principle of Trusteeship adumbrated by Gandhiji.

4. The Party holds that the policies of Government should be founded on faith in the people and not on State compulsion and the encouragement of hatred and conflict between class and class, expropriation, repudiation of obligations and the conferment of more and more powers on the officials of Government at the expense of the freedom of the citizens.

5. The party stands for every effort being made to foster and maintain spiritual values and preserve what is good in our culture and tradition, and avoid the dominance of a purely materialist philosophy of life which thinks only in terms of the standard of life without any reference to its content or quality.

6. The Party holds that steps should be taken to remove the pervading sense of uncertainty that has been created by the present policies of the Government and its varying forecasts of future plans, leading to the drying up of initiative and enterprise in land, shop and factory alike. The Party holds that a sense of stability and incentive for individual effort can be restored only by strict adherence to the Fundamental Rights and Guarantees specified in the Constitution as originally adopted in respect of freedom of property, trade, and occupation, and just compensation for any property compulsorily acquired by the State for public purposes.

7. The Party holds that in the policies adopted for national development, priority must be assigned to the basic needs of the people, namely, food, water, housing, and clothing.

8. The Party believes that every citizen has a *fundamental right to educate his children* according to his choice and in a free atmosphere untrammelled by official directives and that the State should afford facilities for such education without discrimination.

9. The Party holds that the paramount need is for increasing food production and that this is best attained through the self-employed peasant-proprietor who is interested in obtaining the highest yield from his land.

The Party believes in an intensive programme of agricultural improvement by promoting the material and psychological inducements for greater production without disturbing the harmony of rural life. The Party holds that there should be no *disturbance of ownership, management, and* cultivation of land, but believes in a more effective programme than is being followed at present in respect of irrigation, and the supply of material, implements, credit and marketing facilities.

The Party believes in the need for giving every kind of help to agriculture but is opposed to cultivation through organisations which reduce price ownership to an empty paper-title and which bring into being a loose kind of multiple ownership which is certain to sap the incentive of the farmer and his family, reduce output, and take us to a collective economy with official management. *It is firmly opposed to collectivisation and* bureaucratic management of the rural economy.

The Party takes note of the dissatisfaction amongst the rural population that adequate attention has not been paid to their needs. It holds that the level of life of the rural people should be im-

proved by removing all such impediments as are likely to stand in the way of their attaining a high standard of life and by taking all steps necessary for the purpose in particular for maintaining a reasonable and steady price for agricultural produce, which is in parity with other prices.

10. In industry, the Party believes in the incentives for higher production and expansion inherent in competitive enterprise with adequate safeguards for the protection of labour and against unreasonable profits, prices and dividends, where there is no competition or where competition does not secure the necessary corrective.

The Party stands for the restriction of State enterprise to heavy industries such as are necessary to supplement private enterprise in that field, such national services as Railways, and the starting of new enterprises which are difficult for private initiative.

The Party is opposed to the State entering the field of trade and disturbing free distribution, and introducing controls and official management with all its wastefulness and inefficiency.

The Party believes that in the field of production, the free choice of the producer and the consumer must be given basic place and importance.

11. The Party stands for the preservation of the freedom of small and self-employed artisans, craftsmen, and traders who are in danger of losing their occupational opportunities by reason of the policy of Statism. These persons perform a great widespread, and inexpensive function in our society, and their gradual extinction will be a national misfortune and add to our unemployment problem.

12. The Party stands for greater thrift in public expenditure. It holds that taxation should be kept at such levels as will not interfere with reasonable living standard for the people, both rural and urban, and which while being necessary and sufficient for the carrying on of administration and such social and economic services as are taken up by the State, is yet not so high and exacting or so ubiquitous as to prevent capital formation and private investment.

13. The Party is opposed to a programme of development based on crippling taxation, abnormal deficit financing, and foreign loans which are beyond the capacity of the country to repay.

14. The Party is opposed to all policies that lead to excessive inflation, high prices that reduce the value of savings, endowments, and fixed incomes, and which create undue hardship for the present generation in the hope of a distant gain.

15. The Party believes that the cost of Public Administration should be reduced considerably. It stands for integrity and efficiency in the services. It is against the expansion of the bureaucratic machine, with a hierarchy of officials asked to do work which is best done by citizens and private agencies, resulting in unproductive waste of national resources.

16. The Party believes that the State will best serve the nation by encouraging and affording facilities for a decentralised distribution of industry and by limiting its own regulatory function to the prevention and punishment of anti-social activities wherever called for.

17. The Party stands for the creation of opportunities for full and lasting employment in all

sectors of life. It stands for a programme of all round industrialisation with a view to developing national resources and reducing unemployment. It believes in a balanced development of capital-goods industries, organised consumer-goods industries, and rural industries that afford supplementary employment in the small-scale processing of the products of agriculture.

18. The Party stands for a fair deal for labour, whether in the field, factory or office and for correlating to wages, increased productivity and for workers' right to organise for the purpose of collective bargaining. It stand for harmonising the interests of capital and labour when they get into conflict.

19. The Party is opposed to any form of political pressure being put on officials to deflect them from the course of fair and just discharge of duties without discrimination. It stands for the rule of law an independent judiciary, and for the full play of the powers of judicial review given to the Court by the Constitution.

20. The Party shall in all matters, keep before itself the cardinal teaching of Gandhiji, maintaining faith in the people and in the efficacy of truth and non-violence.

21. The Swatantra Party holds that democracy is best served if every political Party allows freedom of opinion to its members on all matters outside the Fundamental Principles of the Party. It, therefore, gives its members, full liberty on all questions not falling within the scope of the Principles stated above.

INLAND PRINTERS, BOMBAY 7

విలువను కోతకోయడం కంటే తక్కువేమీకాదు. ఈ చర్యలుఅసలు పరిస్థితిని మరింత దుర్భరంచేసినవి. ఎందువల్లనంటే ఆ తదుపరి వెనువెంటనే తగు చర్యలు తీసుకోవడంతో విఫలమయ్యారు.

**జాతీయఐక్యతారంగంలో**, వర్గసంఘర్షణపట్లకాంగ్రెస్ పార్టీవారు చూపెట్టిన **అభిమానఫలితంగా, దేశం** - ప్రజలు ఎంతగా విభజించబడ్డారంటే, 1947 లో సాధించినబడిన జాతీయ ఐక్యత శరవేగంగా **అదృ**శ్యమైపోతున్నది. ఒక వైపున, **భాషాప్రయుక్త విభే**దాలు, నీటి తగాయిదాలు, సరిహద్దులపై హక్కులు, ప్రతి హక్కులు; మరో వైపున భూకామందులు - కౌలుదారులమధ్య, కార్మికులమధ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులమధ్య, యజమానులు కార్మికులమధ్య వైషమ్యాలుతో తనకు తానే విరవిరలౌతున్న దేశం, వికృత భయంకర స్వరూపాన్ని ప్రస్తుతం ప్రదర్శిస్తున్నది.

**ప్రజల నైతికరంగంలో**, లంచగొండితనం, అవినీతి, అసమర్థత, ఆశ్రిత పక్షపాతం అనేవి జీవన విధానాలుగా తిష్టవేసుకున్నాయి. డబ్బు - అధికారంపట్ల నున్న పేరాశ, పదవులకొరకై ప్రాకులాట అనేవి ప్రధానంగా ప్రేరేపిత శక్తులై వున్నాయి. పాత తరానికి చెందిన వారిలో కనుపించే నైతికక్షీణత, దేశంలోని యువతరంలో, అతిప్రమాదకరమైన, హృదయంలేని వికృతశక్తిని సృష్టిస్తున్నది.

**అంతర్జాతీయ విధాన రంగంలో**, మిత్రులు-శత్రులు మధ్య విజ్ఞతతోకూడిన విచక్షణ చూపడం లోపించి; నిరంతరాయంగా, అలీన విధానం గురించి, సహజీవనం గురించి, శాంతి-నిరాయుధీకరణ గురించి - తమ స్వంత ప్రయోజనాలను సాధించుకోవడంలో, దురాక్రమణచేసిన దేశాలతో, చేతులు గలిపి, అదే పనిగా శుష్కప్రియాలు పలుకడంమాత్రం మిగిలింది. అత్యంత ప్రధానమైన చైనా పాకిస్థాన్ దురాక్రమణ

లను ప్రతిఘటించడంతో, పరస్పర రక్షణకు సంబంధించి ఆగ్నేయ ఆసియతో ఏమాత్రం శ్రద్ధచూపించ లేదు.

2. రెండు దశాబ్దాల ఎడతెరిపిలేని కాంగ్రెస్ పాలన ఈ పరిస్థితుల్ని సృష్టించింది. ఆ పార్టీ అధికారాన్ని కొనసాగించడంలో, అనుమాన రహితంగా, తన బహుముఖ అనర్హతను ప్రదర్శించి చూపింది.

3. నిస్పృహతో ప్రభుత్వం చేతులలోనికి, కాంగ్రెస్ పార్టీ చేతులలోనికి మరింత అధికారాన్ని కేంద్రీకృతం చేయడం, ఇంకా పౌరస్వాతంత్ర్యాన్ని కోతకోయడం ఒక్కటే పరిష్కారమార్గం కాగలదని వాదించేవారు కొందరున్నారు. ఇలా ప్రకటించినా లేక ఆ అర్థంవచ్చే మారురూపసూచనలు చేసినా వాటన్నింటినీ స్వతంత్ర పార్టీ గట్టిగా తిరస్కరిస్తుంది. సోషలిజం పేరుతో నియంతృత్వ ధోరణిలో లేక, ప్రభుత్వీకరణ పథంలో ఆ పరిష్కారం లేదని పార్టీ నమ్ముతున్నది. మంచి ప్రభుత్వ అదుపులో, సమష్టి ప్రయోజనార్థం, సృజనాత్మకమైన వ్యక్తియొక్క శక్తి - ప్రయత్నం - తెగువ విడుదలౌతున్నప్పుడు, అభివృద్ధి చెందుతున్నప్పుడు, సన్నద్ధమౌతున్నప్పుడు మాత్రమే. నైతికంగా గానీ, భౌతికంగా గానీ చెప్పుకోదగిన అభివృద్ధి సాధ్యమని పార్టీ విశ్వసిస్తుంది.

4. ఈ అంశాల ఆధారంగా, ప్రజల ఆమోదంకొరకు, స్వతంత్ర పార్టీ ఈ ప్రణాళికను ప్రతిపాదిస్తున్నది. ఎడతెరిపిలేకుండా ఇరవైఎండ్లబట్టి కాంగ్రెస్ పరిపాలించి నందున ఉత్పన్నమైన, నేటి వినాశకర పరిస్థితులనుంచి, కోలుకునేమార్గం చాల క్లిష్టమైనదిగా ప్రయాసభరితమైనదిగా వుండగలదు. సిద్ధాంత తికమకల వలన సంఘర్షణలను ప్రోత్సహించినందున, డాంభిక ప్రణాళికలవలన, గుత్తాధిపత్య అభిలాషతో దానిని శాశ్వితంగా అట్టిపెట్టుకునే ధోరణివలన, ఏర్పడిన తీవ్ర అపకారాన్ని తొలగించుకోవడానికి కొంత వ్యవధి పడుతుంది. ఈ కష్టాలను అధిగమించాలి; అధిగమించగలం.

5. 1962వ సంవత్సరంలో, బొటాబొటిగా పార్టీ ఏర్పడిన రెండున్నర సంవత్సరాలకాలంలో, మొత్తంలో, 8.25 శాతం అంటే: 95 లక్షలమంది ప్రజలు లోక్‌సభకు నిలబెట్టిన స్వతంత్రపార్టీ అభ్యర్థులకు ఓటునిచ్చి మద్దత్తుగా నిల్చారు. అయినప్పటికీ పార్లమెంటు ఉభయ సభలలోనూ మూడు రాష్ట్ర శాసనసభలలోనూ, పార్టీ, ప్రధాన ప్రతిపక్షస్థాయి నందుకున్నది.

6. ఎట్టిపరిస్థితిలోనూ స్వతంత్రపార్టీకి అనుకూలంగా వేసినఓట్లువృథాకాలేదు. కొద్దిమందే,అయినాసామర్థ్యం గల మాపార్లమెంటు సభ్యుల, శాసనసభ్యుల బృందం, తమసంఖ్యాబలాన్నిమించి, పదిరెట్లుగా కృషి జరిపారు.

**7. ఈ పోటికే స్వతంత్ర పార్టీ సాధించిందేమిటి?**

- స్వతంత్రపార్టీ ప్రతిఘటన "ఉమ్మడి సహకార సేద్యాన్ని" లేక భూముల సమిష్టీకరణ ఊపును నిలుపరించి, తన కమతంపై రైతే యాజమాన్యం పొందివుండేట్లు చేసింది.
- రాజ్యాంగానికి తెచ్చిన 17వ సవరణద్వారా ప్రభుత్వం రైతులభూమిని తన ఇచ్ఛవచ్చినట్లు స్వాధీన పర్చుకునేందుకు ఉద్దేశించి తెచ్చిన సవరణను ఒక సంవత్సరం ఆపుచేయించి; ప్రస్తుతానికి అది నిరుపయోగ స్థితిలో వుండేట్లు చేయగలిగింది పార్టీ,
- భూమిపన్ను రద్దును ప్రతిపాదించిన స్వతంత్రపార్టీ ధోరణి, కొన్ని రాష్ట్రాలలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు, స్వతంత్ర నినాదాన్ని ప్రతిధ్వనింప చేయునట్లు వత్తిడి పెట్టింది.
- బంగారు నియంత్రణను అతితీవ్రంగా ఎదుర్కొనడం వలన స్వర్ణకారులకు - కళాకారులకు - పాక్షికంగా సంపాదించిన, విజయసాధన పోరాటంలో, స్వతంత్ర పార్టీ సహాయపడింది.
- అత్యావసరవస్తువుల సవరణ (అజమాయిషీ) బిల్లు యొక్క అపకారానికి, ఆహార - తత్సంబంధమైన

పంటల ఉత్పత్తిదారులు గురికాకుండా, అధికారులు హస్తగతం చేసుకునే వస్తుసముదాయాన్ని నిరంకుశంగా స్వాధీనపర్చుకోకుండా, స్వతంత్ర పార్టీ పార్లమెంటుసభ్యులు, వారికి విముక్తి కలిగించడంలో విజయంపొందారు.

• భారతదేశానికి ఓంబడ్స్‌మన్ (లోక్‌పాల్) వ్యవస్థ కావాలని ప్రప్రథమంగా స్వతంత్రపార్టీ చేసిన వాదనకు ఇప్పుడు ఆమోదం లభించింది.

• స్వతంత్ర పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు; పార్లమెంటులోనూ, రాష్ట్రి శాసన సభలలోనూ, ప్రతిపాదించబడిన వివిధ బిల్లులవలన కలిగే అపకారాలు, వడపోత కమిటీ సభ్యులుగా వుండి, తగ్గిపోయేట్లు చేయగలిగారు.

• ఏటేటా క్రమానుగతంగా ప్రవేశపెట్టబడే సాంవత్సరిక బడ్జెట్లును శల్యపరీక్షచేసి, స్వతంత్ర పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, ప్రత్యక్షపరోక్ష పన్నులనుంచి భద్రతాయుతమైన క్షణలకు, కొంతమేర ఖర్చులో కోతబడుటకు సహాయపడ్డారు.

• వినాశకరమైన మూడవ పంచవర్ష ప్రణాళికనుగురించి, ప్రభుత్వం అనుసరించే ద్రవ్యోల్బణ విధానం గురించి స్వతంత్రపార్టీ చేసిన హెచ్చరికలు సరియైనవని ఋజువు చేయబడింది. పార్టీ, రూపాయి విలువ యొక్క కోతను అంచనా కట్టి చెప్పడమేగాక ఆ విధానాలు అనుసరించినందువలన, తప్పనిసరిగా ఆ దెబ్బకు దేశం గురికావలసి వుంబుందని జోస్యం చెప్పింది.

• మన శాసనసభ్యులు, ఇతర సహచరులతో కలసి, మెలుకువగా వ్యవహరించి నందువలన, కేంద్రంలోనూ-రాష్ట్రిలలోనూ, అనేకమంది మంత్రులుతమ స్థాయిలో నడిచిన అపసవ్య నడతదృష్ట్యా తొలగించి వేయబడటానికి తోడ్పడ్డారు.

• అనేకమైన మా రాష్ట్రిసంఘాలు, వాటి కార్యకలాపాలద్వారా, అవినీతి, లంచగొండిని, జయప్రదంగా

బహిర్గతంచేసి, ప్రజలకు, చెప్పుకోదగిన ఉపశాంతిని కలిగించాయి.

8. స్వతంత్రపార్టీకి ఓటుచేయండి. వచ్చే ఫిబ్రవరిలో కనీసం నూరుమంది పార్లమెంటు సభ్యుల్ని లోక్ సభకు పంపండి. కాంగ్రెస్ తప్పుడుపాలన పరిసమాప్తి జరుగుతుందని మీకు హామీ యిస్తున్నాం.

## ఒక నూతన విధానంతో

## నూతన ప్రభుత్వం

9. అదేమాదిరి కొన్ని రాష్ట్రాలలో అధిక సంఖ్యలో శాసనసభలకుకూడా ఒక వెయ్యిమంది స్వతంత్ర ఎమ్. ఎల్. ఏ.లను పంపించండి. అప్పుడు రాష్ట్ర స్థాయిలో స్వతంత్రప్రభుత్వాలు మురికిని ఎలాప్రక్షాళనంచేస్తాయో చూడగలరు.

10. స్వతంత్రపార్టీచే ఏర్పరచబడే, లేక, పార్టీ అండతో ఏర్పడే ప్రభుత్వాలు—

- గత ఇరవై ఏండ్ల కాలంలో అధికారంలో ఉన్నవారి ద్వారా, మురికికూపంలోపడిపోయి లేవలేకపోతున్న ఆర్థికవిధానాన్ని బైటకు లాగుతాయి.
- ప్రభుత్వఖర్చుల్ని కోతబెడతాయి.
- ప్రత్యక్ష, పరోక్షపన్నుల్ని కోతబెట్టి, భూమిపన్నును రద్దుపరుస్తాయి.
- పొలాలలో, కర్మాగారాలలో ఉత్పత్తిని ఇనుమడింపజేయడంద్వారా; నిలకడైన-నమ్మకమైన రూపాయిని ఏర్పరచడంద్వారా పెరుగుతున్న ధరలను అరికడతాయి.
- ప్రజలకు ఆహారాన్ని అందించే రైతు తృప్తిగా పండించేందుకు సహాయపడతాయి.
- ప్రభుత్వ అజమాయిషీ - జోక్యం అవసరం లేకపోయినా దిగ్బంధనలో పడిపోయిన సహకార సంఘాలకు, పంచాయతులకు, వ్యవసాయం-వర్తకం-పరిశ్రమలతోపాటు విముక్తి గలిగిస్తాయి.

• పర్మిట్-కోటా-లైసెన్సు రాజ్యాన్ని అంతమొందించడం ద్వారా అవినీతి లంచగొండితనానికి ఆశ్రితపక్షపాతానికి ప్రధాన హేతువును రద్దుపరుస్తాయి.

• ప్రణాళికా సంఘాన్ని రద్దుపరిచి, సర్వనాశనకరమైన నాలుగవ ప్రణాళికను తిరస్కరిస్తాయి.

• ప్రభుత్వ రంగంలోగానీ, స్వేచ్ఛారంగంలోగానీ నెలకొనివున్న గుత్తయాజమాన్యాలను అంతమొందిస్తాయి.

• వినిమయదారుని సేవించడంలో సరసమైన -స్వేచ్ఛాయుతమైన పోటీని పునరుద్ధరిస్తాయి.

• ఏవి ప్రజలకు చెందునో వాటిని తిరిగి ప్రజలకు అప్పగిస్తాయి.

• ప్రపంచదృష్టిలో భారతదేశగౌరవాన్ని పునరుద్ధరిస్తాయి.

• ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యకు హామీయిస్తాయి.

• ఉన్నపళంగా ప్రజలకుఉత్తమజీవితాన్నిఅందిస్తాయి.

• నేటి సౌభాగ్యాన్ని రేపటి అభ్యుదయ పునాదిగా రూపొందిస్తాయి.

## III

11. ఇదంతా చేయసాధ్యమా ?
ఔను — సాధ్యమే.
అదెలాగంటే

12. స్వతంత్రపార్టీ సాధించే క్రమబద్ధపురోభివృద్ధి ఈ క్రింది విధముగా వుండగలదు.

## సామాన్య వ్యక్తికి ప్రథమస్థాయి

13. స్వతంత్రపార్టీ మునుముందుగా సామాన్య మానవునికి సంబంధించి, అతడి ఆహారసంతుష్టికొరకు, త్రాగునీరు కొరకు బట్ట, వసతికొరకు, ఆరోగ్యపరిస్థితుల కొరకుఅగ్రగామిగానిలబడి; ప్రభుత్వ ప్రాథమికధర్మమైన -లాభసాటి ఉద్యోగావకాశాలను, అతనికి ఏర్పర్చుపూనుకుంటుంది.

14. వ్యక్తిస్వాతంత్ర్యం, వ్యక్తిఅనుభవించే అస్థులు, వ్యక్తి సృజనశక్తికి హేతులైన ప్రయత్నం - వీటిలో పవిత్రతఉన్నదనీ; అట్టి ప్రజాస్వామ్యంలో స్వతంత్రపార్టీ విశ్వాసం కలిగి వున్నది. గాంధీజీ ప్రతిపాదించినట్లుగా ఆ వ్యవస్థలో ఆర్థికశక్తిని వికేంద్రీకృతమై వుంటుంది. యాజమాన్యం సాధ్యమైనంత విస్తృతమేరకు వెదజల్లి నట్లుండగలదు. అటువంటి సమాజంలో స్వతంత్రోద్యోగి అయినవ్యక్తి అతడు కర్షకుడైనా, కళాకారుడైనా, దుకాణదారుడైనా లేక ఉద్యోగియైనా, దోపిడి-నిర్బంధా లతో నిమిత్తంలేకుండా, పెరగడానికి - వర్ధిల్లడానికి సంపూర్ణ అవకాశాన్ని పొందగలుగుతాడు.

15. స్వేచ్ఛాయుతమైన సమాజంలో "వినిమయ దారుడే రాజు" అతడిని సేవించే నిమిత్తమే ఉత్పత్తిదారు లందరూ, పారిశ్రామికులలోకెల్లా పెద్దపారిశ్రామికుడైన రాజ్యంతోసహా నిమగ్నమైయుండాలి.

16. నీటిసరఫరా, విద్యుత్‌శక్తి, రహదార్లు, గ్రామీణ రోడ్లు, రైలు మార్గాలు, నీటి రవాణాలు, రేవులు, తపాలా, తంతి, టెలిఫోన్‌లాంటి అత్యావసర సర్వీసులలో తగు జాగ్రత్త వహించక, కాంగ్రెస్ ప్రభుత్వం, గత 12 సంవత్సరాలు దారుణంగా నిర్లక్ష్యంచేసింది. మొత్తం ఆర్థికవిధానపు పునాది వీటి సమగ్రస్వరూపంపై ఆధార పడివుంటుంది. ప్రభుత్వం పరిపూర్తి నిర్వాహణాసామ ర్థ్యాన్ని చూపెడితే, పరిపాలనకు అంకితమైనదానితో సంతృప్తిపడతే, ఈ లక్ష్యాలు చాలు-మన ఆర్థికసాధన సంపత్తిని వెలికితీయడానికి.

17. ఏదో ఒక సిద్ధాంతానికి, సిద్ధాంతమౌఢ్యానికి, లేక, విధానానికి, పౌరసంక్షేమం, త్యాగం చేయబడరాని ఒక మహాపవిత్రమైనదనే సూత్రాన్ని స్వతంత్రపార్టీ దృఢంగా విశ్వసిస్తున్నది.

వ్యవసాయం

18. ఇది భారతదేశపు ప్రాథమిక పరిశ్రమ. ఇది దేశ ప్రజలకు తగినంత ఆహారాన్ని సమకూర్చగలదు. మన

పరిశ్రమలకు చాలినంత ముడిడార్థలను అప్పగించ గలదు. నిండుగా ఉద్యోగాన్ని కలిగించగలదు. భారత సౌభాగ్య సౌధ నిర్మాణానికి ఇది పునాది. అందువలన అత్యంత ప్రాధాన్యత యివ్వవలసినట్టిది. 17వ సవరణను రద్దుపర్చడం, కౌలుదారులు సముచితభాగస్వామ్యం పొందడానికి ఆమోదించడం, వారికి కౌలుదారీరక్షణలు కల్పించడం, భూమిపైనవున్న పన్నును తొలగించడం, అప్పు-నీరు-ఎరువు-చీడమందులు - విత్తనాలు - విద్యుత్ శక్తిలాంటి అత్యవసరాలకు తగినంత అవకాశం కల్పించడం, రైతుకు నిరంతరాయంగా ప్రోద్బలప్రోత్సాహ లుండే అవకాశాలు కలిగించడం, స్వేచ్ఛామార్కెట్టులో రైతు తన ఉత్పత్తికి మంచి ధర రాబట్టుకునేందుకు అతనికున్న హక్కును ఆమోదించడం, గోధుమపిండి ధరకు హామీ యివ్వడం, ఇవి ఈ సమస్యతో ముడిబడి వున్న అంశాలు. అందువలన, యజమానులు కౌలు దారులు కూలీలు, వ్యవసాయోత్పత్తులకు సంబంధించిన తదితరులందరి మధ్య, సుహృద్భావపూరిత సహకారాన్ని నెలకొల్పడానికి పార్టీ నిలబడుతున్నది.

19. సామాన్యమానవుని అత్యవసర ఆహారఅవసరాలు గ్యారంటీ చేయబడుతాయి. అవసరమైనచోట తక్కువ ధరలకు ఆహారధాన్యాలు లభించే చర్యలు తీసుకో బడుతాయి.

20. నిర్బంధ ధాన్యసేకరణ పద్ధతులను, జోనల్ విధానాలను స్వతంత్రపార్టీ రద్దుచేస్తుంది. దేశమందంతటా ఆహారోత్పత్తులు స్వేచ్ఛగా నడువడానికి ఇప్పుడున్న ఇతర అడ్డంకులన్నింటినీ పార్టీ తొలగిస్తుంది.

21. సాగు లాయకీ అయినభూములకు నీటి వనరుల నిమిత్తం బావులను త్రవ్వించే పథకాల్ని చేబడుతుంది స్వతంత్రపార్టీ. పదేండ్లకాలంలో దఫాలవారీగా సదరు మొత్తాన్ని, తిరిగిచెల్లించే పద్ధతిలో, వీటిపై యాజమాన్యపు హక్కులు రైతులకు సంక్రమింప చేయు బడుతాయి.

22. సహజంగా ప్రకృతివైపరీత్యాలకు తరచుగురియై దెబ్బతినిపోయే రాష్ట్రాల ప్రయత్నాల్ని బలపరిచే టందుకు అఖిలభారత కరువుఇన్స్యూరెన్సు నిధిని ప్రోగు చేయడానికి పార్టీ కృషిజేస్తుంది.

23. కొన్ని అడవుల-కొండల ప్రాంతాలకు చెందిన ఆదివాసుల తదితరుల ఆర్థికవిధానంలో వ్యవసాయస్థాన మార్పుల ప్రాముఖ్యతను గమనించి, వారి జీవనపరిస్థితులను మెరుగుపరిచేనిమిత్తం, అభివృద్ధిదాయకమైన వ్యవసాయ అవసరాలకు, వారు తమకై తాము చేసుకునే సర్దుబాటు ప్రయత్నాలకు పార్టీ మద్దతునిస్తుంది.

24. భారతదేశ శ్రమజీవులలో చెప్పుకో దగినంత హెచ్చుమంది భూములు లేని వ్యవసాయ కూలీలై వున్నారు. పారిశ్రామికకూలీలమాదిరిగావారు సంఘటిత పడలేకపోగా, నిండుపనిలేక పెరిగేధరలతో వినిమయ వస్తువులపై దారుణంగా విధించిన పన్నులకు ఎరయౌతూ తీవ్రంగా దెబ్బతినిపోతున్నారు. వారిని కాపాడటానికి:—

- శాశ్వితంగా వ్యవసాయాన్ని ఉద్యోగంగా స్వీకరించిన వారికి, వ్యవసాయ కూలీలందరకూ న్యాయమైన తగిన రక్షణ యివ్వడం,
- వారిని నియమించుకున్న రైతులకు న్యాయం సమకూర్చడం,
- గ్రామాదులలో రోడ్లనిర్మాణం, మురుగు పారుదల సౌకర్యం-భూసారరక్షణ, భూములను సాగులాయకీగా మార్చడంలాంటి భూముల అభివృద్ధి పథకాల ద్వారా; చిన్నతరహా గ్రామీణ పరిశ్రమల ద్వారా, ప్రత్యామ్నాయ ఉద్యోగ అవకాశాలను చేపట్టడం,
- పరోక్షపన్నుల విషయంలో తీవ్రమైనకోతబెట్టి పెరిగిపోతున్న బ్రతుకుభారాన్ని నిలువరించడం,
- ఉచిత ఇండ్లస్థలాలను ఏర్పాటుచేసి, మంచినీటి సౌకర్యం కలిగించటం,
- వారి గృహ నిర్మాణాలకు తక్కువ ధరలకు వస్తు సామగ్రిని అందించడం,

• పశుజాతిని, కోళ్ళను ఖరీదు చేయడానికి అప్పు సౌకర్యం కలగించడం,

• తరతరాలనుంచి వేధించే అప్పులను రద్దుపర్చడం,

• అది ఏ తరహాకు చెందినదైనా, వ్యవసాయ అప్పుల నుంచి వీలైనంత హెచ్చుగా విముక్తి కలిగించడం,

• అదేపనిగా నష్టాన్ని తెస్తున్న ప్రభుత్వ భారీ వ్యవసాయక్షేత్రాలను, తదితరసాగులాయకీఅయిన ప్రభుత్వ భూములను, చిన్న చిన్న కమతాలుగా మార్చి భూములులేని వ్యవసాయకూలీలకు ఇచ్చివేయడం,

లాంటి కార్యక్రమాన్ని స్వతంత్రపార్టీ చేబడుతుంది.

## పరిశ్రమ - వ్యాపారం

25. పన్నుల్ని తగ్గించి, అభ్యుదయ పంథాన కంట్రోళ్లు తొలగించి, పెట్టుబడి మార్కెట్టులో చైతన్యాన్ని పునఃప్రతిష్టించడంద్వారా, వెనువెంటనే ఉత్పత్తిని అభివృద్ధిచేయగల పెట్టుబడికి ప్రోత్సాహం కలిగించడం ద్వారా; వినిమయదారుడు, నిర్వాహకుడు, కార్మికుడు సహకరించి, ఉత్పాదశక్తిని అభివృద్ధిపరచి లాభాలలో వాటాలు పొందడానికి, ఈనాడు స్థంభించి క్షీణిస్తున్న పరిస్థితిని వెనువెంటనే మార్చవలసిన అవసరంవుంది.

26. ఇప్పటివరకు హెచ్చు ప్రాధాన్యతను కట్టబెట్టి, తక్కువగాను, నెమ్మదిగానూ ఫలితాలనిచ్చే, పరిశ్రమలకు విపరీతంగా ధనాన్ని ఖర్చుచేసేబదులు; పనివారికి బాగా పనిగలిగించే చిన్న-మధ్యతరహా పరిశ్రమలకు ప్రాధాన్యత యివ్వడంవలన, సమానమైన, అధికమైన అభివృద్ధిని సాధించడానికి స్వతంత్రపార్టీ పూనుకుంటుంది.

27. పన్నులు చెల్లించినవారి ధనంతో ఏర్పర్చిన ప్రభుత్వరంగంలోని పరిశ్రమలు, నిర్వాహణాసామర్థ్యంలో విఫలమైనవి గనుక, ప్రజలు కష్టపడి సంపాదించిన నిలువలపై గిట్టుబాటైన ప్రతిఫలాన్ని అవి యిచ్చేంత

వరకు, ఇక నేమాత్రం గూడా+ వాటిపై ఖర్చు పెట్టబడ గూడదు. ఎరువులకర్మాగారాలకు అనుకూలంగా బొకారో నిర్మాణం ఆపాలి.

28. గుత్త యాజమాన్యం వ్యక్తిరంగంలో వున్నా, ప్రభుత్వరంగంలోవున్నా, స్వతంత్రపార్టీ అన్ని రకాల గుత్తయాజమాన్యాలను వ్యతిరేకిస్తుంది. ఎక్కడ సాధ్య పడుతుందో అక్కడ కొనుగోలుదారు సౌకర్యార్థంపోటీని తిరిగి పునరుద్ధరిస్తుంది పార్టీ. గుత్త యాజమాన్యాలను సహించినచోట అందుకు అవసరపడిన అజమాయిషీ చేపట్టబడడం జరిగింది.

29. ఒకరకంగా, ప్రధానమైన సాధనసంపత్తితాత్కా లికంగా కొరవడినప్పుడు, క్రమబద్ధంచేయడం తప్పని సరిఅయినా, అవసరపడిన ప్రయారిటీలను, వంతులు వేయడాన్ని సూచించుటకు, న్యాయస్థానానికితుల్యమైన అధికారసంస్థ వుండితీరాలి.

**కార్మికులు**

30. వారు పరిశ్రమలలోవున్నా, వ్యవసాయంలో వున్నా, కూలీలకు న్యాయం సమకూర్చేందుకు స్వతంత్ర పార్టీ నడుంగడుతుంది. తమ కృషినిగానీ, జీవితస్థితి గతుల్నిగానీ, అభివృద్ధిపర్చుకోవడానికి, కార్మికులు తమకై తాము సంఘటితపడే హక్కును పార్టీ అమో దిస్తుంది. కార్మికులే నిర్వహించుకున్నే బలీయమైన ట్రేడ్ యూనియన్‌లు వుండాలేగాని, నేడున్నట్లు రాజకీయ పార్టీలచేతులలో అవి ఆటవస్తువులుగా వుండ రాదు. ప్రజాస్వామిక పారిశ్రామిక వ్యవస్థలో అప్పుడు మాత్రమే అవి అంతర్భాగాలుగా మనగలవు. సమిష్టిగా బేరమాడి లాభంపొందే హక్కుకొరకు స్వతంత్రపార్టీ నిలబడుతుంది. అవసరపడినప్పుడు వారు పనినుంచి తమకు తాము విరమించుకునే హక్కును గుర్తిస్తున్నది.

31. పరిశ్రమలలో కార్మికులు యజమానులు, అత్యంత సన్నిహితంగా వ్యవహరించిన యెడల ఉత్ప త్తిలో నిమగ్నమైన అందరిమధ్య, అందరూ భాగస్వాము

లనుకునే సద్భావం అభివృద్ధియౌతుందని స్వతంత్ర పార్టీ అభిప్రాయపడుతున్నది.

32. ఒక పూర్తిరోజు చేసేపనికి మంచి వేతన మివ్వడానికి స్వతంత్రపార్టీ నిలబడుతుంది. మొత్తంమీద ఖర్చుల్ని తగ్గించి జాతీయసౌభాగ్యాన్ని పొందాలన్న ఆశయాన్నికి విరుద్ధంగానిరీతిలో, జరిగే ఉత్పత్తి పురోగమనాన్నిబట్టి కార్మికుల సంపాదనలలో అభివృద్ధి సాధనద్వారా, కార్మికులు "అభ్యుదయ భాగస్వామ్యం పొందడానికి" ప్రోత్సాహం యివ్వబడాలి.

33. రాజ్యానికి ప్రభుత్వోద్యోగులకువున్న రాజ్యాంగ హక్కుల్ని పునరుద్ధరించడానికి పార్టీ తీవ్రంగా పాటుబడుతుంది. వారికి నేటి కార్మికుల చట్టాల భద్రతలు వర్తించేటట్లు చేస్తుంది.

ప్రణాళిక

34. ఫ్రాన్సు-బ్రిటన్, స్కాండినేవియా దేశాలలో అమలు జరిగే తీరులో నిర్బంధంలేని ప్రజాస్వామిక ప్రణాళికా విధానంపట్ల స్వతంత్రపార్టీ విశ్వాసం కలిగి వుంది. సోవియట్ తరహా నిర్బంధ పద్ధతి ప్రణాళికకు స్వతంత్రపార్టీ వ్యతిరేకం. ఆ తరహా ప్రణాళిక యిక్కడ దారుణంగా విఫలమైంది. ఎక్కడ అది ప్రయోగంచేసినా విఫలమైంది.

35. ఈ దేశాన్ని దివాలాదుర్దశకు ఈడ్చిన రెండవ, మూడవ ప్రణాళికల దోషాలన్నీ నేడు ప్రతిపాదించబడిన నాలుగవ ప్రణాళికలో మూర్తీభవించి వున్నవి గనుక అది రద్దుచేయబడాలి.

36. రాజ్యాంగంతో నిమిత్తంలేకుండా, ఆచరణలో ఒక పోటీ ప్రభుత్వంగా వ్యవహరిస్తున్న ప్రణాళికా సంఘాన్ని, స్వతంత్రపార్టీ రద్దుచేస్తుంది. ఉద్దేశింపబడిన దాని కార్యక్రమాన్ని నిర్వహించడంలో అది అసమర్థమైనదిగా ఋజువైనది గనుక, దానిస్థానంలో సమర్థమైన సలహా సంఘాలు నియమించబడుతవి. వ్యవసాయం

పరిశ్రమలు-కార్మికులు-తదితర శ్రద్ధతీసుకోబడవలసిన అంశాలు ఆ సంఘాలకు జతపర్చబడుతవి. ఈ సంఘాల నియామకంలో నిబిడీకృతమైవున్న ప్రధానోద్దేశం ఏమంటే, ప్రభుత్వంగాని స్వంత కార్యకలాపాల నిర్వాహణకు ఈతరహా సలహా సంఘాలు సహకారమిస్తాయి.

## ప్రభుత్వ ఖజానా - ద్రవ్యవిధానం

37. నమ్మకమైన రూపాయను నిలుకడైన ధరలను ఈ క్రిందివిధంగా సమకూర్చడం ప్రాథమిక అవసరమైవున్నది.

అ. ధనలోదపూరణకు, ఇతర ద్రవ్యోల్బణ విధానాలకు ఆచరణలకు, హద్దుమీరిన దుబారాకు సంబంధించిన ఆంతరంగిక అప్పులకు స్వస్తిచెప్పాలి.

ఆ. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాల అధికారుల దుబార-దుర్వినియోగంలో తీవ్రమైన కోతబెట్టాలి.

ఇ. ప్రత్యక్ష పరోక్షపన్నుల విషయంలో చెప్పుకోదగినంత తగ్గింపుచేయాలి.

## బ్యాంకులు

38. కాంగ్రెస్‌పార్టీ చే ప్రతిపాదించబడిన బ్యాంకుల జాతీయకరణను స్వతంత్రపార్టీ వ్యతిరేకిస్తున్నది. దేశ సమస్యలతో ఈ సమస్యకు ఏవిధమైన సంబంధం లేదు సరికదా అభివృద్ధికి తిరోగమనం చూపుతుంది. ద్రవ్య స్థిరత్వం-భద్రత-పొదుపులు కొన్నిలక్షలకు సంబంధించిన ఈ మొత్తాలు కొద్దికొద్ది డబ్బు కలిగినటువంటి వారివే. కనుక ప్రభుత్వం తనకందిన ప్రతిఒక్క దానిపై చేయిచాచడంవలన వారందరూ దాని దయాదాక్షిణ్యాల కొరకు ఎదురుచూడవలసి వుంటుంది.

## అంతర్జాతీయ అప్పులు

39. హద్దుమీరిన దుబారాకు చెందిన అప్పులను విదేశప్రభుత్వాలనుండి పొందడం మంచిది కాదని స్వతంత్రపార్టీ పదేపదే చేసిన హెచ్చరికలను నిజానికి

నిండుగా సమర్ధించదగినవేనని ఋజువుచేసినవి. దేశం లోని ప్రజోపయోగకర, అభివృద్ధిదాయక ఆదాయ సంబంధమైన వ్యవస్థలను బలపర్చడానికి విస్తృతపర్చడానికి, ప్రభుత్వాలనుంచి ప్రభుత్వానికి అప్పులు ఇకనే మాత్రం తీసుకోకూడదు. వ్యక్తిగతంగా విదేశీయులు లాభనిష్టాలకు సంబంధించి, తమ స్వంత బాధ్యతపై ఏ చట్టబద్ధ ద్రవ్యప్రవాహాన్ని తెస్తున్నారో దానినే మనం ప్రోత్సహించాలి.

## బంగారు నియంత్రణ

40. బంగారు నియంత్రణ పూర్తిగా రద్దు చేయబడగలదు.

## రాజ్యాంగము - ప్రభుత్వ పాలన

41. దేశ రాజ్యాంగాన్ని పదేపదే సవరించడం వలన పౌరుల ప్రాథమిక హక్కులను దారుణంగా తుడిచిపెట్టడం, ఫలితంగా కనుపించినదిగనుక, స్వతంత్రపార్టీ ఈ చర్యను తీవ్రంగా నిరసిస్తూవుంది, అవకాశం లభించిన తదుపరి, వీలైనంత వేగంగా, కోల్పోయిన హక్కులను రాజ్యాంగంలోనికి యధాస్థాయికి తిరిగి తేగలమని స్వతంత్రపార్టీ హామీయిస్తున్నది.

42. తనపార్టీ ప్రయోజనాలకొరకు అంతులేకుండా పొడిగించుకుపోతున్న అత్యవసర పరిస్థితిని స్వతంత్ర పార్టీ పరిసమాప్తి చేస్తుంది. పూర్తిగాపౌరస్వాతంత్ర్యాలు వెనువెంటనే పునరుద్ధరించబడుతాయి.

43. చట్టబద్ధంగా వివాదాంశాలు తల ఎత్తినప్పుడు న్యాయస్థానాల ద్వారా పరిష్కరించుకునేట్లు, పౌర హక్కులు గౌరవించబడేరీతిగా అన్ని చట్టాలు చేయబడతాయి.

44. శుద్ధమైన-నమ్మకమైన- నిష్పాక్షికమైన - సమర్థమైన పరిపాలనను పార్టీ దేశానికి యివ్వగలదు. పరపాలించే పార్టీగానీ లేక యితరపార్టీగానీ రోజువారీ పరిపాలనలో జోక్యం తీసుకోకుండా పార్టీ హామీయిస్తుంది. కేంద్ర రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ల

స్వాతంత్ర్యంలో జోక్యం కలుగజేసుకోవడంగానీ లేక నిర్లక్ష్యం చేయడంగానీ జరుగదు.

45. శాంతిభద్రతల పునరుద్ధరణకు మొదటి ప్రాధాన్యత యివ్వబడుతుంది. ఆస్తికి-ప్రాణానికి రక్షణ గల్పించడమనేది ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమైవుంది గనుక ఈ కర్తవ్య నిర్వహణలో ప్రభుత్వం విఫలమైనప్పుడు, బాధితులకు న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని పార్టీ అభిప్రాయపడుతున్నది.

46. న్యాయనిర్ణయం వేగంగాను ఖర్చు తక్కువగాను జరుగాలి.

47. అవినీతి:లంచగొండితనాన్ని అదుపులో పెట్టడానికి, పౌరుల హక్కులపై నిరంకుశంగా చొచ్చుకురావడాన్ని అరికట్టడానికి కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ, స్కాండినేవియా దేశాలలో అనుసరించిన పద్ధతులలో లోకపాలకుని (**Ombudsman**), పౌరుల కష్టాలను విచారించే నిమిత్తం, పరిపాలనకు సంబంధించిన అవకతవకలను విచారించేనిమిత్తం, లేక, అన్యాయ అక్రమాల గురించి విచారించేనిమిత్తం, నియమించాలని చేస్తున్న వత్తిడిని పార్టీ కొనసాగిస్తుంది. న్యాయస్థానాలతో నిమిత్తంలేకుండా వుండే పరిపాలనా నిర్ణయాలద్వారా జరిగే అన్యాయాలను నివారించి న్యాయం సమకూర్చేందుకు, తగినట్లు అదుపులో పెట్టుటకు ఈలోక్‌పాల్ కృషిచేస్తుంది.

48. మాజీ సైనికులు, తదితర కుటుంబాలకు తృప్తికరమైన పునరావాససౌకర్యాలు కలిగించడానికి పార్టీ నిలబడుతుంది.

49. ప్రభుత్వోద్యోగాల నుంచి విశ్రాంతికొరకై విరమణచేసిన తక్కువస్థాయి పెన్షన్‌దారుల, గౌరవవేతనాలను, పెరిగిన జీవితవిలువకు తుల్యంగా సరిచూసి, పునర్నిర్ణయం జేయాలని పార్టీ కోరుతున్నది.

ఎన్నికల సంస్కరణ

50. ఎన్నికల విధానంలో

అ. ధనశక్తికున్న ప్రభావాన్ని అభ్యర్థులుపెట్టేఖర్చును తగ్గించడంద్వారా

ఆ. ఈనాటి లోక్‌సభలోనూ, అనేక రాష్ట్రశాసనసభల లోనూ నెలకొనివున్న తప్పుడు ప్రాతినధ్యాన్ని - అంతమొందించడం గాకపోయినా - తగ్గించడం ద్వారా; కేంద్ర సభల్లోనూ, రాష్ట్ర సభలలోనూ ఫలితంగా, ఓటర్ల అభిప్రాయాలకు ఒక్కగా ప్రాతినిధ్యం వహించే విధానాన్ని అనుసరించడం ద్వారా

స్వతంత్రపార్టీ సంస్కరణ తేవాలని అభిప్రాయ పడుతున్నది.

## అంతర్జాతీయసంబంధాలు - దేశరక్షణ

51. ప్రపంచ ఐక్యతకు సంబంధించిన పురోభివృద్ధి మాదిరే వివేకవంతమైన జాతీయస్వార్థం బలీయమైన అంతర్జాతీయ విధానానికి ప్రాతిపదికగా వుండాలని స్వతంత్రపార్టీ అభిప్రాయపడుతున్నది. ఈ పరీక్షద్వారా పరిశీలన జరిపినప్పుడు మనసరిహద్దుల గౌరవ భద్రతలకు భంగకరంగా నిరంతరం అతిక్రమణలు జరుగటం, ప్రపంచంలో మన రాయబారబృందాల దీనమైన ఏకాకితను చూస్తే, అంతర్జాతీయవిధానంలో కాంగ్రెస్‌ప్రభుత్వ ధోరణి దారుణంగా విఫలమైపోయినట్లు స్పష్టంగా గోచరిస్తున్నది.

52. ప్రప్రథమంగా దేశసరిహద్దు గౌరవ ప్రతిపత్తిని కమ్యూనిస్టు చైనా అతిక్రమించినప్పుడు అటుపిమ్మట పాకిస్థాన్ అతిక్రమించినప్పుడు అలీన విధానానికున్న అర్థం యావత్తూ వ్యర్థమైపోయినట్లుగా స్వతంత్రపార్టీ విశ్వసిస్తున్నది. మన అంతర్జాతీయ విధానం పునరాలోచించడం అవసరమైవున్నది. అంతర్జాతీయ వాస్తవ పరిస్థితికి సమీపంగా వానిని రూపొందించుకోవలసి వున్నది.

53. సైనిక సంధులనుగురించి తరచు కాంగ్రెస్‌పార్టీ వ్యక్తీకరించే వ్యతిరేకత అర్థరహితమైనది. మన యిరుగు పొరుగుదేశాలలోకొన్ని దురాక్రమణదురుద్దేశాలతో, కార్యక్రమాలతోవ్యవహరిస్తున్నప్పుడు; నమ్మదగినమిత్రబృందాలతో, తగినరక్షణసంధులను ఏర్పర్చుకోవడం, తప్పనిసరియేగాక న్యాయసమ్మతంకూడ. ఆసియా స్వాతంత్ర్యానికి

కమ్యూనిస్టుచైనా బద్ధశత్రువని స్వతంత్రపార్టీఅభిప్రాయ పడుతూప్రాంతీయరక్షణవిధానంకొరకు పిలుపిస్తూన్నది. దక్షిణ ఆసియా, ఆగ్నేయ ఆసియా, ఆస్ట్రేలియాలతో ఒక రక్షణ వ్యవస్థ రూపొందింపబడాలి. వీనిలో భారత దేశం తన సముచిత పాత్రను నిర్వహించేటట్లు పార్టీ చూడగలదు. ఈవిధంగా వ్యవహరించినప్పుడు మాత్రమే దేశానికి భద్రత ఉండగలదు. మన సరిహద్దులలోనున్న వారితో సంబంధాలను మెరుగుపరచుకునేందుకు మొత్తం దేశభద్రతకొరకు స్వతంతపార్టీ మరింత ఊహాజనిత విధానాన్ని అనుసరిస్తుంది.

54. ఈ సందర్భంగా, కమ్యూనిస్టుచైనా దాని ఉప గ్రహమైన ఉత్తర వియత్నాం, తదితరుల దురాక్రమణ-రాజ్యవిస్తరణకాంక్షను ప్రతిఘటిస్తున్నందుకు, దక్షిణ వియత్నాం ప్రభుత్వాన్ని ప్రజల్ని, వారి మిత్రబృందాన్ని స్వతంత్రపార్టీ బలపరుస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించే ఆత్మహత్యా సదృశ్యమైన విధానాన్ని ఖండిస్తున్నది. అది అనుసరించే విధానం, ఈదేశ శత్రువులకు, ఆచరణలో జోలపాటగావుంది.

55. కమ్యూనిస్టుచైనాతో వ్యవహరించే విధానంపట్ల మెలుకువతో నిర్ద్వంధంగా వుండటానికి పార్టీ ప్రతిజ్ఞ తీసుకుంటున్నది. దాని దురాక్రమణను అంతమొందించేందుకు, దానిచేతులలో పడిపోయిన భారత భూభాగాన్ని వీలైనంత వేగంగా తిరిగి ఆక్రమించుకునేందుకు మరుకైన చర్యలు తీసుకోగలదు. టిబెట్ విముక్తి కొరకు పార్టీ పూనుకుంటుంది. ప్రవాస ప్రభుత్వాధినేతగా దలైలామాను గుర్తిస్తుంది.

56. యావత్తు ఉపఖండంయొక్క భద్రతను క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని భారత పాకిస్థాన్‌లమధ్య యధావిధి మైత్రీ సంబంధాలు నెలకొల్పుకోవటం అవసరమని పార్టీ విశ్వస్తున్నది. గత సంవత్సరం పాకిస్థాన్ దురాక్రమణ జరిపి కాశ్మీరు సమస్యపై దానికున్న వాదపటిమను (**Locus Standi**) కాస్త కోల్పోయిందని పార్టీ విశ్వసిస్తున్నది.

57. ఈనాడు నెలకొనివున్న ఐక్యతావిచ్ఛిత్తిన్ని అరికట్టేందుకు యువకులలో, విద్యార్థులలో స్వైరవిహారం చేస్తున్న హృదయవిదారక్యధోరణులను, అస్తవ్యస్థతను అరికట్టేందుకు –

అ. భవిష్యత్ తరాలవారు జాతీయ ఐక్యతను మానవతా విలువను ఆధారంగా పెట్టుకోవడానికి తగిన ప్రాతిపదికలనుకల్పించుటకొరకు విద్యావిధానంలో నేటి భౌతిక శాస్త్రీయ,తదితరపాఠ్యాంశాలకు ఆధ్యాత్మిక విభాగాన్ని ప్రవేశపెట్టడం.

ఆ. నైతిక, మతైక విషయాలను యువతరానికి బోధించుకొనుటకు స్వచ్ఛందమైన సంస్థలకుప్రోత్సాహం స్వేచ్ఛావకాశం కల్పించబడుతుంది. తమకు చెందనితదితరులపై తమవిశ్వాసాలనుబలవంతంగా బోధించకుండడం అనే ఈవిధానాలను పార్టీ అనుసరిస్తుంది.

58. అ. రాష్ట్ర ప్రభుత్వాల సరాసరి బాధ్యతతో కూడిన ప్రాథమిక విద్యాలయాలలోని విద్యాప్రమాణాన్ని పెంచుటకొరకు

ఆ. ఉపాధ్యాయవృత్తిలో వున్నవారి ప్రతిపత్తిని-వేతనాన్ని అభివృద్ధిపర్చుటకొరకు

ఇ. యువతరానికి సిద్ధాంత ప్రబోధానికై ఉద్దేసించిన పాఠ్యగ్రంథాల జాతీయకరణ చర్యలు నిరాకరించుటకొరకు అధికారుల జోక్యంతో నిమిత్తం లేకుండా స్వేచ్ఛావాతావరణంలో తనకోరికమీద తనపిల్లలకు విద్యచెప్పించుకునే పౌరునికున్న ప్రాథమిక హక్కును కాపాడుటకొరకు

ఈ. విశ్వవిద్యాలయాల తదితరసంస్థల ప్రతిపత్తిని కాపాడుటకొరకు పార్టీ నిలబడుతుంది.

59. ఇది శాస్త్రసాంకేతికయుగం. అందువలన విద్యాసోపానంలోని అడుగుమెట్టునుంచే సాంకేతికపూరితమైన శాస్త్రీయ మనస్తత్వంతో కూడిన విద్యకు అవకాశం

యివ్వాలని ప్రజలు ఆవిధంగా పనిచేయడం అవసరమని; వ్యవసాయానికి పరిశ్రమకు శాస్త్రీయ సాంకేతిక విషయాల జోడింపు జరగాలని పార్టీ అభిప్రాయపడుతున్నది. ఆ ఆశయసిద్ధికి పరిశోధనాగారాలు - పరిశ్రమాగారాలుగల సౌకర్యంతో, విద్యాలయాలను- విద్యాసంస్థలను వ్యవస్థీకరించడానికి స్వతంత్రపార్టీ పూనుకుంటుంది. అసంఖ్యాకంగా మాధ్యమిక- ఉన్నత సాంకేతిక విద్యాలయాలను పార్టీ ఏర్పాటు చేయాలనుకుంటున్నది. ఆ విధంగా జరిగినప్పుడు, అక్షరాభ్యాసవిద్యనుంచి మాధ్యమిక-ఉన్నతవిద్యాలయాల దశలలో సాంకేతిక శిక్షణకు యువకుల అభిరుచిని మళ్ళించవచ్చు. ఇది దేశ పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడుతుంది. నిరుద్యోగసమస్యాపరిష్కారానికి ప్రత్యేకంగా విద్యావంతులలో వున్ననిరుద్యోగాన్ని నిర్మూలంచడానికి దోహదమౌతుంది.

## మ త ం

60. ప్రతిపౌరుడు తనయిచ్ఛవచ్చిన మత నమ్మకాలను కలిగివుంటూ రాజ్యాంగంవలన హామీగా సంక్రమించిన మతస్వాతంత్ర్యహక్కును నిర్నిబద్ధంగా అమలు జరుపుకునే అవకాశాలు వుండాలని స్వతంత్రపార్టీ విశ్వసిస్తున్నది. మతం, రాజ్యానికి అత్యంత ప్రాణప్రదమైనది. నైతిక, ఆధ్యాత్మిక విలువలను బలపర్చటానికి దానికున్న శక్తి అమోఘమైనది. ప్రభుత్వం రూపొందించి అమలు పెట్టే ఏచట్టానికంటెగూడ, సత్ప్రవర్తనార్థం, అదనంగా దానిద్వారా లభించే ఆశయం చాలగొప్పది.

61. ప్రజాసామాన్యానికి, ముఖ్యంగా హెచ్చుజనాభా గలిగి అనేకజాతుల సమ్మేళనమైన సమాజానికి చట్టబద్ధమైన పాలన ఎంతో అవసరమైవుంటుంది. అయితే, ప్రత్యేకించి, చట్టబద్ధపాలనకు అతీతమైనదిగా ధర్మప్రవర్తనను గుర్తిస్తున్నాం. మననుంచి దూరమౌతున్న దైవీకమైన స్వాభావికచట్టాన్ని పునరుద్ధరించాలి - ఆహ్వానించాలి; దేశప్రభుత్వం దానికి చేయూతగా నిలవాలి. అప్పుడు మాత్రమే, ప్రజాస్వామ్యమంటే అధికసంఖ్యాకుల నిరంకుశత్వమనే భావంగానీ, లేక, పెత్తనం చెలాయించే పార్టీయొక్క నియంతృత్వమనే భావంగానీ రావడానికి

వీలుండదు. స్వతంత్రపార్టీ ఈఆలోచనకు కట్టుబడివుండి, సమస్త ప్రజలకు, అన్నిమతాలవారికి, వాటి అనుబంధ శాఖలకు ఆమోదించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నది.

62. అందువలన జీవితంలో మతప్రతిపత్తి, సముచిత స్థానం పొందడానికి స్వతంత్రపార్టీ చేయవలసినదంతా చేస్తుంది. ప్రత్యేకించి....

అ. అన్నిమతాలకుచెందిన ప్రజలలో వారి మత విధానాలను ఆచరణలను గౌరవించుకునేట్లు చేస్తుంది.

ఆ. ప్రభుత్వజోక్యం లేకుండా ప్రతీమతంకూడాతనకు సంబంధించిన దేవాదాయ ధర్మాదాయ ఆస్థులను తమ ప్రత్యేక ప్రతిపత్తిద్వారా భద్రపర్చుకొని లాభ పడేందుకు అవకాశం కల్పిస్తుంది.

ఇ. మత సంస్థలకు సంక్రమించే విరాళాలు, వాటి ఆస్థులపై వచ్చే ఆదాయాలు వాటికి లభించే ధర్మాలపై పన్నులను విధించకుండా చూస్తుంది.

## అల్పసంఖ్యాకులు, వెనుకబడిన తరగతులు

63. అ. ముస్లిములు, క్రైస్తవులు, శిక్కులు, తదితర అల్పసంఖ్యాకులు; ఆర్థిక సాంఘిక సంబంధంగా అవకాశరహిత కష్టజీవులైన హరిజనులు - ఆదివాసులు-తదితర వెనుకబడిన తరగతులు; ఇలా వారిమతంతో నిమిత్తంలేకుండా పట్టికలోచేర్చబడిన వారు, తమ హక్కులను అభీష్టాలనుపొందేందుకు పార్టీ విశ్వాసంతోనూ సామర్థ్యంతోనూ రాజ్యాంగాన్ని అమలుపరుస్తుంది. అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలించే విధానం చురుకుగా అమలు పర్చబడుతుంది.

64; ఒక వైపున హెచ్చరికలు చేస్తున్నా, ఐక్యతా విచ్ఛిత్తికి దారితీసే విధానాలను, కాంగ్రెస్‌పార్టీ అదే పనిగా అనుసరిస్తున్నది. భాషాప్రయుక్తధోరణి ఇప్పుడొక ఏడబాటు శక్తిగా మారుతున్నది. రాష్ట్రాలలో అధిక సంఖ్యాకులై అధికారంలోవున్నవారు, ఇతర అల్పసంఖ్యాకులను రెండవతరగతి పౌరులుగా చూడటానికి అది ఒక చక్కని రక్షకకవచంగాఉపయోగపడుతున్నది.

ఈదైన్యదౌర్భాగ్యదుస్థితిని అరికట్టేందుకు స్వతంత్రపార్టీ చర్యలు తీసుకుంటుంది.

65. కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ అల్పసంఖ్యాకుల వ్యవహారాలను చూడటానికి, న్యాయస్థానాలకు తుల్యమైన శాశ్విత కమీషన్‌లను స్వతంత్రపార్టీ ఏర్పాటు చేయగలదు.

## ప్రజాసంబంధాల సాధనం

66. ప్రజాసంబంధాలకు సంబంధించిన వివిధసాధనాలపై అధికారుల అజమాయిషీగాని లేక గుత్తయాజమాన్య వ్యవస్థీకృతానికి చెందిన అన్ని ప్రయత్నాలను స్వతంత్రపార్టీ వ్యతిరేకిస్తున్నది. ప్రసారశాఖ టెలివిజన్ శాఖ, చలనచిత్రవిభాగం ఇత్యాదివి నిర్వహించడానికి స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థలకు అప్పగించాలని పార్టీ అభిప్రాయపడుతున్నది. రేడియో టెలివిజన్ చలనచిత్రపరిశ్రమలలో ఇతరులుగూడ స్వతంత్రప్రతిపత్తులుగల సంస్థలతో పోటీలో నిలవడడానికి అనుమతించబడాలి.

67. అధికారంలోవుండే పార్టీ పలుకుబడిక్రిందవుంచి పత్రికాస్వాతంత్ర్యాన్ని హరించే ప్రయత్నాలన్నింటినీ అరికట్టేందుకు స్వతంత్రపార్టీ అన్నివిధాల కృషి చేస్తుంది.

# IV

## ముగింపు

68. స్వతంత్రపార్టీ ఏమిచేయదలచిందో, ఏది సాధించాలని ఆవేశపడుతున్నదో, ఈ ఎన్నికల ప్రణాళిక స్పష్టపరుస్తున్నది.

69. ప్రజలకు వ్యతిరేకంగా, ఆర్థికశక్తినంతటినీ ప్రభుత్వం చేతులలోబెట్టిఅధికారాన్నిపార్టీహస్తగతంచేసుకునే విధానాన్ననుసరించే కమ్యూనిస్టుల నడకలో అడుగులేస్తున్న కాంగ్రెస్‌పార్టీకి, సూక్ష్మంగా చెప్పాలంటే మేం సూటిగా వ్యతిరేకులం. ఒకవైపున నిర్లక్ష్యంతో ప్రమాదకరమైన ఆర్థికవిధానాలను అనుష్టిస్తూవున్న కాంగ్రెస్‌పార్టీ, తన వైఫల్యాలను; రైతుని - వ్యాపారస్థుణ్ణి-స్వర్ణకారుణ్ణి - తదితర స్వతంత్రోద్యోగుల్ని,

పారిశ్రామిక్కుడ్ని-వర్తకుడ్ని-ధనవంతుడ్ని నిర్దాక్షిణ్యంగా వేటాడుతూ, విపులీకరించుకుంటున్నది.

70. కాంగ్రెస్‌పార్టీ తాను చేసిన నేరాలను కప్పి పుచ్చుకోవడానికి తాను జారవిడిచిన దేశసరిహద్దు ప్రాంతాల్ని తిరిగి సంపాదిస్తామని రిక్త హామీలనిస్తున్నది. రానున్న సాధారణ ఎన్నికలలో -

అధికార దుర్వినియోగం వలన

అవినీతి - లంచగొండితనం వలన

ఇంకా ఇరవై సంవత్సరాలకు స్వర్గధామం చూపిస్తామనే తప్పుడు ప్రమాణాలవలన

తమకు ప్రతిపక్షాలుగా వున్నవారిని బలపరిచే వ్యక్తులపై నిర్భంధాలను విధించి బెదరించడంవలన

ఇప్పుడు మరలా తమ విజయపరంపరధోరణిని నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

71. దీనికి భిన్నంగా ఓటర్ల స్వేచ్ఛాభిప్రాయానికి ప్రత్యామ్నాయమైన నిర్మాణాత్మక కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తున్నది స్వతంత్రపార్టీ. కొన్నిశతాబ్దాలతరబడి స్త్రీ పురుషులను ఉత్తేజపరచి, అత్యున్నతమైన మహోదాత్తమైన స్థాయికి-ఏస్వధర్మ పురోగమనం అనే ప్రాథమిక సూత్రం-చేర్చిందో అదే స్వతంత్రపార్టీ కార్యక్రమం. నిగ్రహగ-వివేకంతోకూడిన స్వార్థం వ్యక్తిస్థాయిలోనూ, సేవాతత్పరత ప్రభుత్వస్థాయిలోనూ వున్నఎడల, అన్ని రంగాలలో అభ్యుదయానికి, అవిమాత్రమే వాస్తవ పునాదులు కాగలివని మేం విశ్వసిస్తున్నాం.

72. ఏ రాష్ట్రములోనైనా స్వతంత్రపార్టీ అధికారంలోనికివచ్చి ప్రభుత్వాన్ని ఏర్పర్చవలసిందిగా కోరబడినప్పుడు పార్టి వెలుపలగూడ, దేశమందంతటా లభించే మేధావులకొరకు పార్టి దృష్టిని సారించి,ఆవిధంగాఅత్యంత సమర్థవంతమైన ప్రభుత్వాన్ని రూపొందించగలదు.

73. అన్నింటికీమించి నైతికఅభివృద్ధిని, భౌతిక సౌభాగ్యాన్ని ఇనుమడింప చేయడానికి వాస్తవ పునాదిగా గాంధీజీ సూత్రమైన ధర్మ పాలనకు ప్రథమ స్థాయిని కల్పించి అన్ని రంగాలలోనూ పునరుద్ధరించడానికి స్వతంత్రపార్టి పూనుకుంటుంది.

# ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ

## ఎన్నికల ప్రణాళిక

మన రాష్ట్ర చరిత్రలోని యీ మహత్తర సమయంలో శాశనబద్ధ పరిపాలనను పునరుద్ధరించడానికి, మనరాష్ట్రప్రజల పరిస్థితిని మెరుగుపరచడానికి అనువైన ఒక వున్నతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికై స్వతంత్రపార్టికి ఒక అవకాశాన్నివ్వడానికి యీ మహదవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా మేము మన ప్రజలకు హృదయపూర్వకంగా విజ్ఞప్తి గావిస్తున్నాము.

<u>రాష్ట్రప్రయోజనాలు</u>

మన రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న పదవీ వ్యామోహపూరితమైన కాంగ్రెస్ నాయకత్వం కాంగ్రెస్‌లో తమబలాన్ని పెంపొందించుకోవడంకోసం తమ అధికారాన్ని అట్టె వుంచుకోవడం కోసం ఇతర రాష్ట్రాలలోను, కేంద్రంలోను పరిపాలనకొనసాగిస్తూన్న కాంగ్రెస్ నాయకత్వంయొక్క తోడ్పాటును సాధించాలనే స్వార్ధపరత్వంతో మన రాష్ట్రప్రయోజనాలను ఉద్దేశ్యపూర్వకంగా విస్మరించడమేగాక, మన రాష్ట్రాన్ని యితరరాష్ట్రాలతో పోల్చిచూచినప్పుడు అది తక్కువ స్థాయికి దిగజారేవిధంగా మన పారిశ్రామిక, విద్యుచ్ఛక్తి తదితర అభివృద్ధులవిషయంలో మనల్ని చేవిడిచిపెట్టింది. కాంగ్రెస్‌పరిపాలన ప్రారంభమయిన నాటినుండికేంద్రం మనకివ్వవలసిన గ్రాంట్లను రాబట్టడంలో పూర్తిగావిఫలమయింది.

నదీజలాల పంపకంవిషయంలోను: రైల్వేలైనులు వేయడంలోను,, పరిశ్రమలను ప్రారంభించడంలోను, ఏలాటి భయసంకోచాలు లేకుండా మనరాష్ట్రప్రయోజనాలు సాధించడానికి, కేంద్రమిచ్చే గ్రాంట్లలో మన

వాటాను రాబట్టడానికి, న్యాయంకోసం పోరాడడానికి, యీపార్టీ ప్రజలకు హామీపడుతున్నది.

## కంట్రోళ్లు

రాష్ట్రంలో ఆహార ధాన్యాలమీదనున్న ధరల కంట్రోలును, రవాణాకంట్రోలును, తదితర నిషేధాలను తీసివేయడానికి స్వతంత్రపార్టీ హామీనిస్తున్నది. మనరాష్ట్రప్రయోజనాలకు భంగంకాని విధంగా మన రాష్ట్రంలోయితరరాష్ట్రాలవారు ధాన్యాలను కొనుగోలు చేయడానికిస్వతంత్రపార్టీ క్రమబద్ధం గావిస్తుంది.

ఆహారధాన్యాల ధరల పెరుగుదలకు మాత్రమే ఉపయోగపడుతున్న భారత్ ఫుడ్ కార్పొరేషన్‌ను రద్దు గావించడానికి యీ పార్టీ పోరాడుతుంది.

## వర్తకులు :

కంట్రోళ్ళనమలు పరచడంలోను, కాంగ్రెస్ పరిపాలనలో చేయబడిన ఇతర శాసనములు అమలుపరచడంలోను,పర్తకులందరూ కాంగ్రెస్‌ప్రభుత్వంచేత అవిశ్వసనీయులుగా,దొంగలుగాచూడబడడమేగాక,వారు చాలకష్టాలకు తొందరలకు గురిచేయబడుతున్నారు. స్వతంత్ర పార్టీ అలాగాక వర్తకవర్గ స్వయం ఉద్యోగులవర్గమని, యుగయుగాలుగా ప్రజలను సేవించడంలో తన ప్రయోజనాన్ని ఋజువుచేసుకున్న వర్గమని అభిప్రాయపడుతున్నది.

అంతేగాక వర్తకులు ప్రభుత్వం తరపున పన్నులు వసూలుగావిస్తున్న గౌరవశిస్తు వసూలదార్లని భావిస్తూ వారు ఒక ఉపయోగకరమైన వర్గంగా చూడబడాలని కోరుతున్నది.

అందువల్ల మేము వారికి సంబంధించి చేయబడిన శాశనాలతో వారికన్యాయాన్ని కలిగిస్తున్న సెక్షన్లనన్నింటినీ రద్దుగావించి, సమాజంలో వారొక చైతన్యవంతమైన, ఉపయుక్తమైన పాత్రను వహించేటట్లు వారికి సాయపడగోరుచున్నాము.

రెవిన్యూవిధానము (1) గ్రామోద్యోగులు:- అయిదారే ళ్ళుగా గ్రామోద్యోగులెంత ఆందోళన గావిస్తున్నప్పటికీ, వారిసమస్యప్రభుత్వం పరిష్కరించలేక పోయింది. ఈ సమస్యవెంటనే పరిష్కరింపబడాలని యీ పార్టీ కోరు తున్నది. అందువల్ల యీపార్టీ యీసమస్యనుసత్వరమే సంతృప్తికరంగా పరిష్కరిస్తుంది,

(2) కవులుదార్లు:- రాష్ట్రంలోనున్న కవులుదారు శాసనాల ఏకీకరణను ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వం ఆలస్యంగావించడంవల్ల కవులుదార్లుకెంతో హాయి కలిగించబడింది. ఎన్నికలు పూర్తికాగానే ఏకీకరణ శాసనాన్ని తీసుకొనిరావడానికి కవులుదార్లకీపార్టీ హామీనిస్తున్నది.

(3) బంజరుభూములు:- సేద్యయోగ్యమైన బంజరు భూముల పంపకం ఆలస్యం చేయబడడంవల్ల కూలీల పునరుద్ధరణ, అధిక ఆహారధాన్యోత్పత్తి హెచ్చుగా కుంటువరచబడిందని ఈ పార్టీ అభిప్రాయపడుతున్నది. ప్రభుత్వం హస్తగతమయిన రెండేళ్ళలోగా యీ భూముల పంపకాన్ని పూర్తిచేయడానికి యీ పార్టీ హామీ నిస్తున్నది.

(4) సెటిల్‌మెంటులో జరిగిన తప్పుల సవరణ:- నేటికి రైతుల ఆధీనంలోను, అనుభవంలోను వుండి న్నప్పటికీ సెటిల్‌మెంటుశాఖవారిచేత అనాధీనంగాను, [illegible]రంబోకులుగాను వుంచబడిన భూములను తగిన [illegible]చారణగావించిన మీదట అధీనదారులకే ఈ పార్టీ [illegible]ట్టాలనిప్పిస్తుంది.

(5) క్షామం:- నేడున్న "ఫామిన్ కోడ్"విదేశీ పరి [illegible]లనాఫలితమైన ఒక ప్రయోజనారహిత అవశేషం [illegible]త్రమే అంతేగాక ఆ శాసనం ప్రజల ప్రయోజనాలను [illegible]ష్టిలోవుంచుకుని చేయబడివుండలేదు. క్షామంవల్ల, [illegible]దలవల్ల, అగ్నివల్ల బాధితులయినవారికి సాయం [illegible]యడానికి కనువుగా దానిని యీ పార్టీ సవరిస్తుంది. [illegible]యలసీమలోనితదితరక్షామప్రాంతాలలోను. కరువును [illegible]ర్తిగా తుడిచిపెట్టడానికి వీలుగా ఒక బోర్డును

ఏర్పాటుగావించి దానికి వలసిన క్షామనిధిని ఏర్పాటు చేయడానికి యీ పార్టీ పూచీపడుతున్నది.

## జలాధారాలు-విద్యుచ్ఛక్తి

వంశధార, నాగావళి, గోదావరి. కృష్ణా, తుంగభద్ర, పెన్న, స్వర్ణముఖి మొదలయిన జీవనదుల జలాలను పూర్తిగా వినియోగించుకోవడానికి వీలుగా ఒక నదీకాలవల "గ్రిడ్డును" ఏర్పాటుచేయడానికి యీ పార్టీ కృషిగావిస్తుంది.

పాతాళగంగను సర్వేగావించి దానిని వ్యవసాయానికి ఉపయోగిస్తుంది. రాష్ట్రంలోవున్న మోటబావులలో చాలావాటికి విద్యుచ్ఛక్తిని విస్తరింపజేయడానికి ప్రయత్నించడమేగాక విద్యుచ్ఛక్తి వుత్పత్తికి యీపార్టీ హెచ్చు ప్రాధాన్యతనిస్తుంది.

## వ్యవసాయం

నిర్భంధ ధాన్యసేకరణ విధానము, ధరల కంట్రోళ్ళు మొదలైన రైతాంగ వ్యతిరేకమైన శాసనాల నమలుపరచడంద్వారా అధికోత్పత్తి గావించేటట్లు ప్రభుత్వం రైతుల నుత్సాహపరచలేకపోయింది. అంతేగాక వ్యవసాయాభివృద్ధికి కావలసిన నీటిని, ఎరువులను, క్రిమిసంహారకౌషధాలను, వ్యవసాయ సాధనాలను ప్రభుత్వం రైతులకు సరఫరాచేయలేకపోయింది.

వ్యవసాయాన్ని బాగుగా పెంపొందించితే తప్ప రాష్ట్రాన్ని పారిశ్రామికం గావించడం చాల కష్టదాయకమైన విషయమని యీపార్టీ భావిస్తున్నది. అందువల్ల రైతులను ముఖ్యంగా చిన్న వ్యవసాయదారులను ప్రోత్సహించడాని ఈ క్రింది కార్యక్రమాన్ని చేబట్టడానికి యీపార్టీ పూనుకుంటుంది.

(1) వ్యవసాయ పరిశోధనకు, దానివిస్తరణకు అత్యధిక ప్రాధాన్యత యివ్వబడుతుంది.

(2) మైనర్ ఇరిగేషన్కు, హెచ్చు ప్రాముఖ్యమివ్వబడుతుంది.

(3) మోటబావులను త్రవ్వడానికి, వాటిలో బోరింగు చేయడానికి రైతులకు సబ్సిడీలివ్వబడుతాయి. ఆయివ్వ డంలో రైతాంగంలో అత్యధిక సంఖ్యాకులుగానున్న ఐదెకరాలకు లోపుగా భూములు గలిగిన రైతులకు ప్రాధాన్యతఇవ్వబడుతుంది. రానున్న అయిదేండ్లలో 15 లక్షలఎకరాలు క్రొత్తగా సాగులోకి రావడానికి వీలుగా ఐదు లక్షల బావులకు సబ్సిడీలివ్వబడుతాయి.

(4) నేడుహెచ్చుగా విస్మరించబడిన గ్రామీణవిద్యు చ్ఛక్తి విస్తరణకు హెచ్చు ప్రాధాన్యత నివ్వడంద్వారా జలాధారసౌకర్యాలు, అధికాహారోత్పత్తి సత్వరంగా అభి వృద్ధి గావించబడుతాయి.

(5) రైతులకు. వ్యవసాయ కూలీలకు, ఉత్పత్తి కార్యాలకై చౌక వడ్డీలలో కావలసిన ఋణా లివ్వ బడుతాయి.

(6) మంచి విత్తనాల నుత్పత్తి గావించడానికి రైతులకు ప్రోత్సాహమివ్వబడుతుంది. అందుకోసమని వారికి ప్రభుత్వంచేత సాంకేతిక సలహాలివ్వబడుతాయి. పేదలైన వ్యవసాయదారులకు విత్తనాలు ఉచితంగా యివ్వబడుతాయి.

(7) రైతులు, వ్యవసాయకూలీలు స్వంతంగావుంచు కుని వారిపనులకుమాత్రమే ఉపయోగిస్తున్న బండ్లు తది తర వ్యవసాయ సాధనాలపై ప్రస్తుతం విధించబడివున్న పన్నులు మినహాయించబడుతాయి.

(8) పంటలభీమా, పశువులభీమా, అగ్నిభీమా కాం గ్రెస్‌వారిలాగా వ్యాపార ధోరణిలోగాక, రైతులకు లాభాన్ని కలిగించడానికిమాత్రమే కొనిరాబడి అమలు జరచబడుతాయి.

(9) వ్యవసాయాభివృద్ధికోసమని వ్యవసాయ పని ముట్లను కొనడానికై వ్యవసాయ కూలీలకు ఋణాలు, సబ్సిడీలు యివ్వబడుతాయి. అలాయివ్వబడిన ఋణాలు గాని, సాయంగాని దుర్వినియోగం కాకుండా చూడ బడుతుంది.

(10) చవిటినేలలను, ఉప్పునేలలను, ఇసుకభూము లను పునరుద్ధరించడానికి ఋణాలు, సబ్సిడీలు యివ్వ బడుతాయి.

(11) ప్రాజెక్టు ప్రాంతాలలో మురుగునీటి సౌకర్యా లను కలిగించడానికి ప్రత్యేకశ్రద్ధ వహించబడుతుంది.

(12) మన రాష్ట్రంలో రైతులకందరికీ అందేవిధంగా ఎరువులను. క్రిమిసంహారకౌషధాలను, వ్యవసాయ పని ముట్లను ఉత్పత్తిగావించడానికై కర్మాగారాలను నిర్మించ డానికి తగిన ప్రోత్సాహమివ్వబడుతుంది.

(13) మన రాష్ట్రంలో కావలసినమేరకు అడవుల పెంపకం జరిగేటట్లు, పండ్లతోటలను పెంచడానికని దీర్ఘకాలంలో కవులుమీద అడవి భూములు తదితర అర్హమైన భూములు రైతులకు కూలీలకు యివ్వబడు తాయి.

(14) వ్యవసాయదారులు సంఘాలు పెట్టుకొనేటట్లు ప్రోత్సహించడానికనువైన శాసనం చేయబడుతుంది.

వ్యవసాయ కూలీలు

ఈ ప్రభుత్వంచేత హెచ్చుగా విస్మరించబడిన వారు వ్యవసాయ కూలీలని యీ పార్టీ భావిస్తున్నది. వ్యవసాయదార్లలో వారు ఒక గుర్తింపదగిన భాగంగా వున్నారుగనుక వారిపరిస్థితిని మెరుగుపరచకుండా వ్యవ సాయరంగం అభివృద్ధికాదని యీ పార్టీ విశ్వసిస్తున్నది. అందువల్ల వీరికి యీ క్రిందిసౌకర్యాలను కలిగించడానికి హామీనిస్తున్నది యీపార్టీ.

(1) వ్యవసాయవస్తువుల కనీస ధరలు నిర్ణయింప బడకుండా, వ్యవసాయకూలీల వేతనాలను నిర్ణయించి అమలుపరచడం అసాధ్యమైన కార్యంగనుక వ్యవసాయ వస్తువుల కనీసధరలను నిర్ణయింప జేయడానికై యీ పార్టీ గట్టిగా పోరాడుతుంది. నేడు నిర్ణయించుడివున్న వ్యవసాయకూలీల కనీసవేతనాలను పెరిగిన ధరల కను గుణంగా సవరించడానికి పూనుకొంటుంది.

(2) బంజరుభూములను వ్యవసాయకూలీలకుపంచి పెట్టడమే కాకుండా వాటిని చదునుచేసి అభివృద్ధి

గావించుకోవడానికి, వాటిలో వ్యవసాయాన్ని కొనసాగించడానికి వీలుగా వారికి చౌక వడ్డీలతో ఋణాలు యివ్వబడుతాయి. ఆవిధంగా వారిని వడ్డీవ్యాపారులు దోచుకోవడం నివారించబడుతుంది.

(3) జపానుపద్ధతిలో గ్రామీణ పరిశ్రమలు ప్రారంభించబడి, గ్రామాలలోని నిరుద్యోగులయిన వారికి ఎడతెగకుండా పని కల్పించబడుతుంది.

(4) గ్రామీణ కూలీజనాలకు ఇండ్లుకట్టుకొనడానికని సబ్సిడీ లివ్వబడుతాయి. ఋణాలుగూడ ఇవ్వబడుతాయి.

(5) అవసరమైనప్పుడు వ్యవసాయకూలీల ఋణాల చెల్లింపుకు మారుటోరియం యివ్వబడుతుంది.

సాంఘిక సంక్షేమం

సంఘంలోనున్న సాంఘిక, విద్యావిషయక అసమానతలను తగ్గించడానికి, సమాజంలో ఆర్థికంగా, విద్యావిషయికంగా వెనుకబడిన వర్గాన్ని పునరుద్ధరించి, వారికి స్వయంపోషకత్వాన్ని సాధించి పెట్టడానికి, తద్వారా వారు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందేటట్లు సాయపడడానికి సాంఘిక సంక్షేమ పథకాలు ఒక సాధనమని పార్టీ అభిప్రాయపడుతున్నది. నేడు అమలు పరచుబడుతున్న సాంఘిక సంక్షేమపథకాలకు తోడుగా యీ పార్టీ యీ క్రింది పథకాలుగూడ అమలుజరిగేటట్లు చూస్తుంది.

1. ఏ ఏ సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచాలని ప్రభుత్వం అనుకుంటుందో వాటిని అమలుపరచడానికి ముందుకువచ్చే స్వచ్ఛందసంస్థలకు రక్షణనిచ్చి వీలయినన్ని సాంఘిక సంక్షేమ కార్యక్రమాలనని చేపట్టేటట్లు యీ పార్టీ వాటికి సాయపడుతుంది.

2. శారీరకంగా దుర్బలులైనవారికి, వికలాంగులకు అసాధారణ పరిస్థితులవల్ల అశక్తులైనవారికి, చిన్నిబిడ్డలను పెంచలేక బాధపడుతున్న విధవలకు వయస్సుతో నిమిత్తంలేకుండా పెన్షన్లివ్వబడుతాయి.

3. బిచ్చమెత్తడం నిషేధించబడుతుంది. వారిలో నున్న వికలాంగులకు, కుష్ఠు, తదితర దీర్ఘరోగాలున్న వారికి ఆశ్రయమివ్వబడుతుంది.

4. వెనుకబడిన జాతులకు నేడివ్వబడిన సౌకర్యాలన్నీ అలాగే కొనసాగించబడుతాయి.

5. వ్యవసాయ కూలీలకు రక్షణ కల్పించబడినప్పటికీ, వారిలో హెచ్చుభాగంగా వున్న షెడ్యూలు కులాల వారికి, షెడ్యూలు జాతులవారికి, వారిసాంఘిక అనర్హతలను తొలగించడానికి ప్రత్యేక రక్షణ లివ్వబడుతాయి. రాజ్యాంగశాసన సూత్రాలను గట్టిగా అమలు పరచడం ద్వారా అస్పృశ్యత నివారించ బడుతుంది. బంజరు భూముల పంపకంలో, ఇండ్లస్థలాలు పంచిపెట్టడంలో ఇండ్లు కట్టుకొనడానికందించే సాయంలో వారికి ప్రాధాన్యత యివ్వబడుతుంది.

6. బాలలసంక్షేమకార్యక్రమాలు విస్తృతం గావించబడుతాయి.

7. కుటుంబ అలవెన్సులివ్వడంద్వారా వారి బిడ్డలకు ఉచిత వేతనాలివ్వడంద్వారా, అన్ని అర్హతలు సమానమయినప్పుడు ఉద్యోగాలివ్వడంలో వారికి ప్రాధాన్యత నివ్వడంద్వారా, వర్ణాంతర వివాహాలు ప్రోత్సహించబడుతాయి.

8. మన రాష్ట్రవాసులైన పేద శరణార్థులకు పూర్తి రక్షణ కల్పించబడుతుంది.

9. వదిలివేయబడిన బిడ్డలకు, భార్యలకు ఆశ్రయమివ్వబడుతుంది. వారభివృద్ధిచెందడానికి కావలసిన అన్ని అవకాశాలు కల్పించబడుతాయి.

10. గుత్తల విషయంలోను, ధాన్యరూపేణా కవుళ్ళిచ్చే విషయంలోను, ఇతర వ్యవసాయ ఒప్పందాల విషయంలోను, సక్రమమైన, న్యాయమైన కేసుల నిర్వహణకు తమ పేదతనాన్ని ఋజువు చేసుకొన్నవారికి, వ్యవసాయకూలీలకు లీగల్ యెయిడ్ ఇవ్వబడుతుంది.

11. తిరుగుబోతులైన బిడ్డలకు వృత్తిలేక వ్యాపార విద్యాలయాలు పెట్టబడుతాయి. పెద్దవారైన తిరుగుబోతులను సరిదిద్దడానికి సంస్కరణాలయాలు ప్రారంభించబడుతాయి.

12. అంధులు, బధిరులు, వికలాంగులు ఐన బిడ్డలకు పూర్తిరక్షణ కల్పించబడడమేగాక, వారి అభివృద్ధికి అన్ని అవకాశాలు చేకూర్చబడుతాయి.

పంచాయితీ రాజ్యం

నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుగావించిన పంచాయితీరాజ్యం, గ్రామీణ ప్రజల సంక్షేమాన్ని పెంపొందించడానికి మారు, వారిలో కొత్త కొట్లాటలు పోట్లాటలు లేవదీయడం ద్వారా వారిని ముక్కలు ముక్కలు గావించింది. వృద్ధిజెందుతున్న కులతత్వానికి ప్రాణంబోసింది. గ్రామీణ నాయకత్వాన్ని నాశనం గావించింది. లంచగొండితనాన్ని సంఘంలో అట్టడుగుకు తీసుకొనివెళ్ళి గ్రామీణప్రాంతాలలో సృజనాత్మక నైతిక వాతావరణాన్నే పాడుగావించింది. కాంగ్రెస్‌పాలనను శాశ్వితం గావించడానికే యీ పంచాయితీరాజ్యం ఉపయోగపడుతున్నది. గ్రామీణభారతానికి పాలక వర్గం కొనితెచ్చిన అభిశాపమే యీ పంచాయితీరాజ్య మని యీ పార్టీ భావిస్తున్నది. ఈ విధానఫలితంగా ఉత్పత్తికారకంగాని ఖర్చు హెచ్చుగా పెట్టబడుతున్న దని, అందువల్ల ఇది నిరుపేదల రక్తాన్ని శిస్తులద్వారా గుంజివేస్తున్నది. కనుక, యీపార్టీ అధికారంలోకి వస్తూనే యీపంచాయితీ సమితులను రద్దుగావించ డానికి, పంచాయితీల నలాగేవుంచి, గ్రామాలలో అభివృద్ధి పనులను గావించడానికి వలసిన అధికారాలను, ద్రవ్యాన్ని హెచ్చుగా వాటికి సమకూర్చడానికి, వయో జన ఓటింగుద్వారా జిల్లాపరిషత్తులకు ఎన్నికలను నిర్వ హించడానికి, ఎన్నికలలో శాసనసభ్యులు పాల్గొనకుండా నిషేధించడానికి యీ పార్టీ పూనుకొంటుంది.

స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల తగాదాలను పరిష్కరించడానికి, వీటికి గ్రాంట్లు నివ్వడానికి ప్రత్యేక పంచాయితీ కమీషను నేర్పాటుగావిస్తుంది.

ప్రభుత్వీకరణ

ప్రభుత్వాధీనంలోనున్న కర్మాగారాల నిర్వహణను చూచి యీపార్టీ ఎంతో ఆందోళన చెందుతున్నది. పేద

ప్రజలనుండి వసూలు గావించబడిన శిస్తులద్వారా సమకూర్చబడిన ద్రవ్యమంతా ఇష్టంవచ్చినట్లు ఖర్చు పెట్టబడుతున్నదనీ, వచ్చిన నష్టమంతా కృంగిపోతున్న శిస్తు చెల్లించేవారిమీదికి నెట్టబడుతున్నదనీ మేమంటే అది ఒక అతిసయోక్తి కాజాలదు.

ప్రభుత్వ రంగంవల్ల ప్రస్తుతం కలుగుతున్న నష్టాన్ని నివారించడానికి వీలుగా యీపార్టీ ఆ రంగాన్ని ఇక ఏమాత్రం విస్తృతం గావించడ. ప్రజలసంక్షేమానికి విరుద్ధం కానివిధంగా మానవశ్రమకు తగిన విలువ యివ్వబడే రకంగా ప్రైవేటు రంగాన్ని పోత్సహిస్తుంది.

## రోడ్డు రవాణా కార్పొరేషన్

రోడ్డు రవాణా కార్పొరేషన్ నిర్వహణ చాలా అసంతృప్తికరంగా నున్నది. అది ప్రయాణీకులకు సౌకర్యాలను కలిగించడానికిమారు తన గుత్తాధిపత్య స్వభావానుగుణంగా వారికెన్నో కష్టాలను కలిగిస్తున్నది. తత్ఫలితంగా ఒక విధమైన పరిపాలనా నిరంకుశత్వమేర్పడుతున్నది. అందువల్ల నేడు ఏ ఏ రూట్లలో రోడ్డు రవాణా కార్పొరేషన్ బస్సులు ప్రయాణం గావిస్తున్నవో ఆరూట్లలో ప్రైవేటు బస్సులునడవడానికి వీలు కలిగించడంద్వారా ప్రయాణీకులకుతోడుడాలని పోటీద్వారావచ్చే లాభాలను వారికి చూపాలనియీపార్టీ కాంక్షిస్తున్నది.

స్వప్రయోజనపరులు లాభించువిధంగా, బస్సు చార్జీలు అధికంచేయబడని పద్ధతిలో ప్రైవేటు యజమానులకు విరివిగా బస్‌రూట్లివ్వబడుతాయి. బస్‌రూట్లివ్వడంలో అసలు అధికారం నేడున్నట్లుగా ప్రభుత్వం చేతుల్లో వుంచబడక పక్షపాతాన్ని, ఆశ్రిత వాత్సల్యాన్ని నివారించడానికి వీలుగా అది న్యాయాధీశవర్గం చేతుల్లో వుంటుంది.ఆర్.టి.సి.లోలాగానే ప్రైవేటు సంస్థలలో పని చేసేకార్మికులకుగూడ రక్షణలు కల్పించబడుతాయి.

## ఫ్యాక్టరీ తదితర కార్మికులు

1. కార్మికుల హక్కులనురక్షించడంలో,ప్రభుత్వ కార్మికులని, ప్రభుత్వ కార్పొరేషన్ కార్మికులని,ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న కార్మికులని వివక్షత చూపబడదు.

2. లారీ రవాణాలో పనిచేస్తున్న కార్మికుల రక్ష ణకై శాసనం చేయబడుతుంది.

3. ప్రభుత్వంమధ్య, కార్మికులమధ్య, కార్పొరే షన్లమధ్య-వాటిలో పనిచేస్తున్న కార్మికులమధ్య, వివా దం ఏర్పడినప్పుడు దానిని పరిష్కరించడానికి ఆర్బిట్రేషన్ సూత్రాన్ని యీపార్టీ అంగీకరిస్తుంది.

4, ధరలపెరుగుదల దామాషాలో కార్మికుల కనీస వేతనాలు సవరించబడుతాయి.

5. వ్యక్తిగతంగాగాని, సహకార సంస్థలద్వారాగాని పరిశ్రమలను స్థాపించి తద్వారా యజమానులు కావాలనే కార్మికులకు ధనసహాయం గావించబడుతుంది.

ఎన్. జి. ఓ.లు

1. ధరల పెరుగుదల కనుగుణంగా ఎన్. జి. ఒ.ల వేతనాలను సవరించడానికి యీపార్టీ హామీనిస్తుంది.

2. వారికి ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు యివ్వడంలోను, వారిసర్వీసునిబంధనలు క్రమబద్ధం గావించడంలోనువారి కందరికీ న్యాయం కల్పించబడుతుంది.

3. నిబంధనలను న్యాయంగా అమలుపరచడంలోను, శాసనబద్ధపరిపాలనను కొనసాగించడంలోను, ప్రభుత్వ ఉద్యోగస్థులకు ఈపార్టీ పూర్తి స్వాతంత్ర్యాన్నిచ్చి రక్ష ణను కల్పిస్తుంది.

చేనేతవారు: చేనేతవారి దుస్థితినిచూచి యీపార్టీ ఆందోళనజెందుతున్నది. వారిదుస్థితిని మాన్పడానికైవారికీక్రింది విధంగా సాయపడడానికీపార్టీ ప్రయత్నిస్తుంది.

1. చీరెలు, ధోవతులు వీటిఉత్పత్తి పూర్తిగా చేనేత వారికి ప్రత్యేకించబడుతుంది.

2. నేడు మనదేశంలో ఏర్పడిన చేనేత బట్టల నిలువలను తగ్గించి చేనేతవారికి పని కల్పించడానికి వీలుగా యితరదేశాలలో వాటికున్న మార్కెట్లను అభివృద్ధిచేయడానికి ప్రయత్నిస్తుంది.

3. నూలుమీద విధించబడిన సుంకాన్ని రద్దుగావించవలసందిగా కేంద్రప్రభుత్వాన్ని ఒత్తిడిచేస్తుంది.

4. రాష్ట్రంలో లక్షలాదిమందికి జీవనాన్ని కల్పిస్తున్న

చేనేతవృత్తికి హానికరమైన పవర్ మగ్గాలు ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టబడకుండా యీపార్టీ నిరోధిస్తుంది.

**చేతివృత్తులవారు**

చేనేతస్థానే పవర్ మగ్గాలను గానుగలస్థానే ఎక్స్‌పెల్లర్లను, ఈ విధంగా గ్రామపరిశ్రమలస్థానే ఆ రంగంలోనే పెద్దపరిశ్రమలను ప్రోత్సహించే తప్పుడు విధానాన్నవలంభించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణపరిశ్రమల నాశనానికి కారణభూతమయింది.

గ్రామీణ చేతివృత్తులవారికి సాయపడి వారిని పునరుద్ధరించడానికి యేర్పాటు చేయబడిన ఖాదీబోర్డు గూడ ప్రజలను దోచుకోవడానికి, సాధారణఎన్నికలలో ప్రజలచేత త్రోసిరాజనబడిన కాంగ్రెస్‌నాయకులకుఉద్యోగాలుకల్పించటానికి వీలైనసాధనంగా నేడుతయారైంది.

కాంగ్రెస్‌వారికేగాక, వారితొత్తులకుగూడ రాజకీయమైన గ్రాంట్లివ్వడానికి ఖాదీబోర్డుపయోగపడుతున్నదన్నవిషయం ఒక బహిరంగరహస్యమైపోయింది.

అందువల్ల, గ్రామీణ పరిశ్రమలలో నిజంగా పాల్గొంటున్నవారికి సాయపడే విధంగా ఖాదీ బోర్డును పునర్వ్యవస్థీకరించడానికి, యీ పరిశ్రమలకు ఉదారంగా ద్రవ్యసహాయం చేయడానికి యీపార్టీ శ్రమించి పనిచేస్తుంది.

**జాలరులు** మనరాష్ట్రంలోని సుదీర్ఘమైనకోస్తాప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది జాలరుల సేవలనందుకొని తద్వారా చేపలను, సముద్రంలో దొరికే విస్తారమైన తదితర మాంసాహారాన్ని ప్రజలకు అందివ్వడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైపోయింది.

జాలరులకు ప్రత్యేక శిక్షణ నివ్వడానికి, వారికి హెచ్చు సాయం చేయడానికి, కోస్తా ప్రాంతాలలో రవాణా సౌకర్యాలను హెచ్చు గావించడానికి, వారికి ఆధునిక నావలను తదితరసాధనాలను సమకూర్చడానికి, చేపలను తదితర సముద్రాహారాన్ని టిన్నులలో నింపడానికి, వాటిని చెడిపోకుండా వుంచడానికి తగిన సాయాన్నందివ్వడానికి ఈ పార్టీ గట్టిగా కృషిచేస్తుంది.

Published by Sri S. V. Raju for Swatantra Party and printed by him at Sri Padmanabha Printing Works, Vja-3.

# స్వతంత్ర పార్టీ

## ఎన్నికల ప్రణాళిక

## I

1. స్వతంత్రానంతరం, దాదాపు 20 సంవత్సరాల తరువాత, జాతీయ జీవితంలోని అన్ని రంగాలలో, దేశం ఈనాడు మధ్యస్థానానికి చేరుకున్నది.

**రాజకీయ రంగంలో**, రాజ్యాంగం పదే పదే ఉల్లంఘించబడింది. ఆ ఉల్లంఘనలకు అనుకూలంగా మార్చబడింది. ఇప్పుడు ప్రాథమిక హక్కులనేవి కేవలం రాజ్యాంగంలోని ఒక అధ్యాయం తప్ప, అంతకుమించి మరేమీకాదు. ప్రజాస్వామిక సంస్థలను అతితరచుగా నాశనం చేయబూనడం వలన ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడింది.

**ఆర్థిక రంగంలో**, పారిశ్రామిక వర్తక కార్యకలాపం యొక్క ఉధృతి దారుణంగా వడిసిపోతున్నది. వ్యవసాయాభివృద్ధి సిగ్గు పడవలసినంతగా నిర్లక్ష్యం చేయబడింది; దెబ్బతిన్నది. దూరదృష్టి లేకుండ, నిరాక్షిణ్యంగా విపరీతంగా వేసిన పన్నులకుతోడు, చుక్కలుచూచే ధరలు జీవనవ్యయాన్ని పెంచాయి. ఇంటా బైటా అప్పుల బరువు కృంగదీస్తున్నది. అంతరంగిక విధానంలో ధనలోపపూరణ, విదేశ ఆర్థిక విధానంలో దివాలాకు నిదర్శనమైన రూపాయి

# ఎన్నికల ప్రణాళిక

## స్వతంత్ర పార్టీ